### ధరిణి వల్ల ధైర్యంగా ఉన్నం..



శాయంపేట, నవంబర్ 20 : సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి వల్ల ధైర్యంగా ఉంటున్నం. లేక పోతే మా భూమి ఏమైతదో అన్న బాధే ఉండేది. కాంగ్రెసోళ్లు ధరణిని రద్దు చేస్తా మంటున్నరు. మళ్లీ పాత రోజులు వస్తయ్. అదే జరిగితే రైతులతో కలిసి ధర్నాలు చేసి వారి పని పడ్తం. ఎన్కట ఒకతనికి ఆరు ఎకరాలున్నది. కొన్నాళ్లకు చూస్తే ఆ భూమి మరొకరి పేరుపై ఉంది. ధరణి ఉంటే నాది నాకే ఉంటదన్న నమ్మకం బలంగా ఉన్నది. ధరణి ఉంటే నేను పోయి వేలు పెడితేనే మారుతది. ధరణి రద్దు చేస్తే మళ్లీ సర్వే నంబర్లు మార్చి ఆగం చేస్తరు. రైతు మనస్ఫూర్తిగా నిద్ర పోవాలంటే ధరణి ఉండాల్సిందే. కాంగ్రెస్ రద్దు చేస్తామంటే రైతులంతా ఏకమై ఉద్యమిస్తం.

**- గోనె నాగరాజు, రైతు, నర్సింహులపల్లి, శాయంపేట**

### మూడు గంటల కరెంట్‌తో ముప్పే..



శాయంపేట, నవంబర్ 20 : కాంగ్రెసోళ్లు మూడు గంటలే కరెంటు ఇస్తమంటున్నరు. దీంతో ఎకరం పొలం పారదు. కేసీఆర్ 24 గంటలు ఇస్తున్నడు. రైతులు రాత్రిపూట పొలాలకు వెళ్లడం లేదు. పగటీలి మోటరు పెట్టుకుని వచ్చి రాత్రి హాయిగా పడుకుంటున్నరు. మూడు గంటలతో ఉపయోగం లేదు. రైతులకు కష్టం తప్పదు. రైతులను ఇబ్బంది పెట్టడమే తప్ప లాభం లేదు. ఒకప్పుడు రాత్రిళ్లు పోయి కరెంటు ఎప్పుడు వస్తదా అని చూసుకుంట పాము కాటుకు గురై చనిపోయినోళ్లున్నరు. ఇప్పుడు కేసీఆర్ పుణ్యమాని రాత్రుళ్లు పొలాలకు పోవుడే బంద్ అయింది. గతంలో లోవోల్టేజీతో రైతులు ఎంతో ఇబ్బందులు పడ్డరు. మోటార్లు కాలిపోయి నష్టపోయిండ్లు.

**- అడుప ప్రభాకర్, రైతు, సూరంపేట, శాయంపేట**



# మరోసారి ఆదరించి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- ప్రజలకు సేవకులుగా పనిచేస్తున్నాం
- వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట, నవంబర్ 20 : ఐదేళ్లలో ఎంతో చేశానని, ఆదరించి మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శాయంపేట, ఆరెపల్లి, మైలారం గ్రామాల్లో సోమవారం రాత్రి ఎమ్మెల్యే గండ్ర, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున జనం తరలివచ్చారు. మహిళలు గండ్రకు మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా శాయంపేట సెంటర్‌లో రాత్రి ఆశీర్వాద సభలో పాల్గొని మాట్లాడుతూ చేసిన అభివృద్ధి కళ్ల ముందు ఉందన్నారు. వెనకే ఉంటూ వెన్నుపోటు పొడిచే కట్టప్పల వ్యవహారం ప్రజలు తేలుస్తారన్నారు. ఏం చేసినా ప్రజా క్షేత్రంలోనే ఉంటామని స్పష్టంచేశారు. పార్టీలు మారాలనుకుంటే ఎన్నడో మారవచ్చని యుద్ధ రంగంలోకి వచ్చాక మారడం ధర్మమా అని ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలో ఎంతో ప్రగతి జరిగిందన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ కరువు, కాకాలతో అల్లాడిపోయిందన్నారు. ఇప్పుడు రైతుల ముఖాల్లో కరెంటుతో వెలుగులు వచ్చాయన్నారు. శాయంపేటలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి అధికారంలోకి రాగానే ఇండ్లు మంజూరు ఇస్తామన్నారు. పద్మశాలీ కులస్తులకు కమ్యూనిటీ భవనం నిర్మిస్తామన్నారు. చేనేత సంఘంలో యువతకు కొత్త సభ్యత్వాలను అందిస్తామన్నారు. ఇవన్ని ఎన్నడో జరిగేవని, కానీ కొందరి స్వార్థం వల్ల ఆగిపోయాయన్నారు. కాంగ్రెస్ నాయకుడికి తనపై ఏం చెప్పాలో తెలియక నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. చేనేత రంగానికి కేసీఆర్ సర్కారు అండగా నిలిచి ఆదుకుందన్నారు. సంఘాల రుణాలను మాఫీ చేసిందన్నారు. రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటలే కరెంటు ఇస్తామంటున్నాడని, పొలం పారుతుందా? అని ప్రశ్నించారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నాడని, ఎవరు కొనిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక ప్రభుత్వాలు మన విధానాలను అధ్యయనం చేస్తున్నాయన్నారు. గ్రామాలకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. గోదావరి జలాలతో తాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోను అమలుచేసి తీరుతామన్నారు. పనికి ఆహార పథకంలో బియ్యాన్ని బుక్కిన నాయకుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. తనకు సంపద భగవంతుడిచ్చాడని, ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. ట్రస్టు ద్వారా నిరుద్యోగులకు లైసెన్సులు ఇచ్చి ఉపాధి కల్పించామన్నారు.



ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## ప్రజలకు సేవకులుగా పనిచేస్తున్నం

**- జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి**

ప్రజలకు తామిద్దరం సేవకులుగా పనిచేస్తున్నామని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. సభలో ఆమె మాట్లాడుతూ ఇంకా అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. ఎమ్మెల్యే గండ్ర ఇచ్చిన మాట తప్పరన్నారు. శాయంపేటలో డబుల్ రోడ్డును, సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించామన్నారు. బంగారు తెలంగాణగా మారుస్తున్న నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. జరుగుతున్న అభివృద్ధిని కొనసాగించాలంటే గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మారెపల్లి నందం, గట్ల విజయ్‌పాల్‌రెడ్డి, గంగుల మనోహర్‌రెడ్డి, గుర్రం అశోక్, వంగాల నారాయణరెడ్డి, దైనంపెల్లి సుమన్, వలుపదాసు చంద్రమౌళి, దాసరి సమ్మయ్య, దిడ్డి రమేశ్, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఆకుతోట సమ్మిరెడ్డి, గోలి మహేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ హరిప్రసాద్

## సమస్యాత్మక బూత్‌లలో వెబ్‌కాస్టింగ్

**మండల స్పెషలాఫీసర్ హరిప్రసాద్**

శాయంపేట,నవంబర్ 20 : అసెంబ్లీ ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ చేపట్టనున్నట్లు మండల స్పెషలాఫీసర్ హరిప్రసాద్ తెలిపారు. మండలంలోని నేరేడుపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి గ్రామాల్లో తహసీల్దార్ సుభాషిణితో కలిసి సోమవారం పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని సగం గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నట్లు చెప్పారు. క్కడైతే అల్లర్లు జరిగే అవకాశాలున్నాయో అలాంటి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కెమెరాను అమర్చి రికార్డింగ్ చేస్తామని చెప్పారు. ఇందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలింగ్ నాటికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులకు సూచించినట్లు చెప్పారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. వికలాంగులు ఓటేసేలా ర్యాంపులు ఉండాలన్నారు. టాయిలెట్స్ సౌకర్యం, పోలింగ్ కేంద్రం చుట్టూ ప్రహరి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బందికి విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులున్నారు.



కృష్ణకాలనీ : కాశీంపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



భూపాలపల్లి రూరల్ : రాంనగర్‌లో..



రేగొండ : ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు



చిట్యాల : సీఆర్‌పల్లిలో జడ్పీటీసీ సాగర్ ప్రచారం

# ఊరూరా బీఆర్ఎస్ ప్రచార జోరు

- గడపగడపకూ వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన
- గండ్రను గెలిపించాలని వినతి

కృష్ణకాలనీ, నవంబర్ 20 : బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్ నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూకాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 14వ వార్డు జంగేడు, 18, 19, 30 వార్డుల్లోని గాధీనగర్, ఎల్‌బీ నగర్, రెడ్డికాలనీ, 20, 21వార్డుల్లోని శాంతినగర్, హనుమాన్‌నగర్, 26వ వార్డు టీ–2 క్వార్టర్స్‌లో కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, ధార పూలమ్మ, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, మాడ కమలా లక్ష్మారెడ్డి, జక్కం రవి కుమార్, పానుగంటి హారికా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 5, 6 వార్డుల్లోని యాదవ కాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, 6వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 7వ వార్డు సీ–2 క్వార్టర్స్‌లో ఇన్‌చార్జి రత్నం సమ్మిరెడ్డి, 13వ వార్డు కాశీంపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 15, 28 వార్డుల్లోని కాకతీయ కాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో గుమ్మడి భాగ్యలక్ష్మి, మాడ హరీశ్ రెడ్డి, రడపాక రమేశ్, బండారి సంపూర్ణ రవి, ఎండీ అఫ్జల్, దొంగల ఐలయ్య, బుర్ర రాజు, సింగన వేణి చిరంజీవి యాదవ్, తాటి అశోక్, మోకిడి అశోక్, గండి శ్రీనివాస్, పెసరు నాగరాజు, బేతు రమేశ్, రేణుకుంట్ల రాజేందర్, శ్యామ్, మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో..**

భూపాలపల్లి రూరల్ : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా భూపాలపల్లి మున్సిపాలిటీలోని 9,10, 16, 17, 22, 29 వార్డుల్లో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కారుగుర్తుకు ఓటు వేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరించచారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, 16, 29 వార్డుల ఇన్‌చార్జిలు బైరెడ్డి లక్ష్మారెడ్డి, అల్లూరి కుమార్, 22వ వార్డు అధ్యక్షుడు కట్కోజుల రాజు, పందిల్ల రమేశ్, బుర్ర సదానందం, గోగుల శ్రీనివాస్ రెడ్డి, దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, నేర్పాటి రజిత, అనిత, మాధవి, భూక్యా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**రేగొండలో..**

రేగొండ : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గెలుపు కోరుతూ రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని గ్రామాల్లో పార్టీ మండలాధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మోడెం ఉమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో సామాల పాపిరెడ్డి, మైస సుమలత, భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఐలు శ్రీధర్‌గౌడ్, ఎంఏ హమీద్, కొల్గూరి రాజేశ్వర్‌రావు, పేరాల ప్రశాంత్‌రావు, సమ్మయ్య, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపే లక్ష్యంగా మండల నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం చింతకుంటరామయ్యపల్లిలో జడ్పీటీసీ గొర్రె సాగర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రవీందర్‌రావు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను గడపగడపకూ వివరించారు. కారు గుర్తుకు ఓటేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే నైన్‌పాకకు చెందిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రామగిరి రాజు, యూత్ నాయకులు యాదండ్ల గణేశ్‌యాదవ్ బీఆర్ఎస్‌లో చేరగా సాగర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఈర్ల మల్లక్క, పువ్వాటి వెంకటేశ్వర్లు, బుట్టి ఉపేందర్‌తదితరులు పాల్గొన్నారు.